

త్రిపురారం : ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ట్రైకార్ చైర్మన్ రామచందర్‌నాయక్

## బీఆర్ఎస్‌తోనే సబ్బండ వర్గాల సంక్షేమం

- కుల వృత్తులకు న్యాయం జరిగేది బీఆర్ఎస్‌తోనే
- ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రామచందర్‌నాయక్


త్రిపురారం, నవంబర్ 7: సబ్బండవర్గాల సంక్షేమం బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రామచందర్‌నాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముందుగా స్థానిక శివాలయంలో సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి, జంగిలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అభిషేకాలు, పూజలు చేశారు. అనంతరం గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటేసి భగత్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. రామచందర్‌నాయక్ మాట్లాడుతూ నేడు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలంతా సుఖసంతోషాలతో ఉన్నారంటే బీఆర్ఎస్ పార్టీ అందించిన సంక్షేమ పథకాలే కారణమని తెలిపారు. ఇంటికి పెద్ద దిక్కులా రాష్ర్టాన్ని కాపాడుతున్న కేసీఆర్ మూడో సారి కూడా సీఎం కావడం ఖాయమన్నారు. అందుకు మహిళలు, యువకులు ఒక్కతాటిపై నిలబడి భగత్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. కుల వృత్తులకు న్యాయం జరిగేది బీఆర్ఎస్‌తోనే అని పేర్కొన్నారు. చాకలి వద్ద ఇస్త్రీ పెట్టెతో చొక్కాను ఇస్త్రీ చేశారు. దోబీఘాట్లను ఏర్పాటు చేయడంతో పాటు కటింగ్ షాపులకు, ఇస్త్రీ షాపులకు కరెంట్‌ను ఉచితంగా అందించిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. మండలంలో జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు బీఆర్ఎస్‌కు మద్దతు తెలపాలని కోరారు. 2018 సంవత్సరం తరువాతనే నియోజకవర్గం అభివృద్ధి చెందిందని నిడమనూరు మార్కెట్ కమిటీ మర్ల చంద్రారెడ్డి అన్నారు. నోముల భగత్‌ను గెలిపించాలని ఇంటింటి ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. నిడమనూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కామర్ల జానయ్య, జిల్లా రైతుబంధు సభ్యులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు చందునాయక్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు అవిరెండ్ల సైదులు, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు దస్తగిరి, నాయకులు వెంకట్‌రెడ్డి, బైరం కృష్ణ, శ్యాంసుందర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, కొల్లి రాము, సయ్యద్, మట్టయ్య, యుగంధర్, అలివేలు, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు

### ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం...

త్రిపురారం: ఈనెల 11న హైదరాబాద్‌లోని శామీర్‌పేట లో నిర్వహించే రాష్ట్ర స్థాయి బీఆర్ఎస్ పార్టీ స్థానిక సంస్థల గిరిజన ప్రజాప్రతినిధుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రామచందర్‌నాయక్ అన్నారు. మంగళవారం స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామచందర్‌నాయక్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి మంత్రులు కేటీఆర్, సత్యవతి రాథోడ్ హాజరు అవుతున్నట్లు ఆయన తెలిపారు. ఆరు శాతం ఉన్న గిరిజనులకు 10శాతం రిజర్వేషన్ అమలు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు.మాజీ ఎంపీ ప్రొఫెసర్ సీతారాంనాయక్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమానికి అన్ని గిరిజన సంఘాల వారు హాజరై విజయవంతం చేయాలన్నారు. అఖిల భారత బంజారా సేవా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాబురావునాయక్, నియోజకవర్గ అధ్యక్షుడు కెతావత్ భిచ్చానాయక్, పీఏసీఎస్ చైర్మన్ జయరాం నాయక్, ఎంపీటీసీ ధనావత్ రవి, సర్పంచ్‌లు సుశీల్‌నాయక్, మం గ్లానాయక్, బాజుజయరాంనాయక్, మంగ్తానాయక్, సేవానాయక్, ఎస్టీసెల్ అధ్యక్షుడు చందునాయక్, పీఏసీఎస్ డైరెక్టర్ లక్ష్మా తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో జనరంజక పాలన

- కాంగ్రెస్‌ను చిత్తుగా ఓడించి జానా కుటుంబానికి బుద్ధి చెప్పాలి
- ఎవరెన్ని కుట్రలు చేసినా గెలుపు బీఆర్ఎస్‌దే
- ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్
- ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు
- కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు



హాలియా : గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్

హాలియా, నవంబర్ 7: సీఎం కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రంలో జనరంజక పాలన కొనసాగుతుందని ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ అన్నారు. మంగళవారం అనుముల మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన చెందిన 150 కుటుంబాలు, తిరుమలగిరి సాగర్ మండలం ఎర్రచెరువుతండాకు చెందిన 100 కుటుంబాలు, జాలు తండాకు చెందిన 20, పెద్దవూర మండలం పులిచర్ల, పొట్టేవానితండాలకు చెందిన 100 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్, ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నోముల భగత్ మాట్లాడుతూ నాగార్జున సాగర్ నియోజకవర్గ ప్రజలకు జానారెడ్డి 35 ఏండ్లు మోసం చేసిండు అని ఆరోపించారు. నేడు ఆయన తన కుమారుడిని గెలిపించు కొనేందుకు డబ్బు సంచులతో గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయ కుల్ని కొనేందుకు ప్రయత్నించడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. 30న జరిగే ఎన్నికల్లో జానారెడ్డి కుటుంబానికి నియోజకవర్గ ప్రజలు బుద్ధి చెప్పాలని కోరారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలం గాణలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని తెలిపారు. సీఎం కేసీఆర్ పాలన దేశానికే ఆదర్శంగా ఉందని పేర్కొన్నారు. రైతుబంధు, రైతుబీమా, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, దళితబంధు, బీసీ బంధు వంటి పథకాలు కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో లేవని తెలిపారు. ఇతర రాష్ట్రాల్లో వృద్ధాప్య పింఛన్లు రూ.600 నుంచి రూ.900 దాకా ఇస్తుంటే తెలంగాణలో సీఎం కేసీఆర్ వృద్ధులకు రూ.2016, వికలాంగులకు రూ.3016, దివ్యాంగులకు రూ.4016లు ఇస్తుందని గుర్తు చేశారు. సీఎం కేసీఆర్ మూడో సారి అధికారంలోకి వస్తే రైతుబంధు రూ.16వేలకు పెంచడంతో పాటు రూ.400కే గ్యాస్ వంటి ఎన్నో పథకాలను అమలు చేస్తారని ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్రంలో కానీ, నియోజకవర్గంలో కానీ ప్రభుత్వ సంక్షేమ పథకం అందని ఇల్లు లేదంటే అతిశయోక్తి కాదు అన్నారు. జానారెడ్డి 35 ఏళ్లు ఎమ్మెల్యేగా, 16 ఏళ్లు మంత్రిగా ఉండి కూడా హాలియాలో ప్రభుత్వం డిగ్రీ కళాశాల, నియోజకవర్గానికి ఒక బంజార భవనం, అంబేద్కర్ భవనం కానీ ఏర్పాటు చేయలేకపోయారని విమర్శించారు. ఏ మొహం పెట్టుకొని జానారెడ్డి ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ 70 ఏళ్లలో చేయలేని అభివృద్ధిని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులతో నేను బీఆర్ఎస్ పార్టీ పక్షాన రెండున్నరేళ్లలోనే తాను చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఎవరెన్ని కుట్రలు చేసినా గెలుపు బీఆర్ఎస్ పార్టీదేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి ఓటుతో బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చే ఆరు గ్యారెంటీలు ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. ఈ కా ర్యక్రమంలో జెడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పిడిగం నాగయ్య, రవినాయక్, పీఏసీఎస్ చైర్మన్ గుంటుక వెంకట్ రెడ్డి, బాబురావునాయక్, మార్కెట్ డైరెక్టర్ పోశం శ్రీనివాస్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శులు ఎన్నమల్ల సత్యం, పోతుగంటి తిరుమల్, ఎంపీటీసీ దేవసాని లక్ష్మమ్మ, సర్పంచ్‌లు దాసరి సైదమ్మ నాగయ్య, బాను రాథోడ్, దన్‌సింగ్‌నాయక్, స్వామి నాయక్, బొడ్డుపల్లి చిరంజీవి, జఠవత్ ప్రకాశ్, పాశం రవిందర్‌రెడ్డి, గుర్రం నర్సిరెడ్డి, గుర్రం ఉపేందర్, యూత్ అధ్యక్షుడు రమేశ్ నాయక్, శ్రీకర్, శివాజీనాయక్ తదితరులున్నారు.

### కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ అండ...

తిరుమలగిరి(సాగర్): బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని జాల్‌తండా గ్రామానికి చెందిన 20 కుటుంబాలు ఎమ్మెల్యే భగత్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నోముల భగత్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ఆయా పార్టీలకు చెందిన నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు పిడిగం నాగయ్య, మండల యూత్ అధ్యక్షుడు జటావత్ రమేష్‌నాయక్, సర్పంచ్ ధనావత్ దూప్‌సింగ్, సర్పంచ్ స్వామినాయక్, జటావత్ ప్రకాశ్ పాల్గొన్నారు.

## నోముల భగత్‌కుమార్ గెలుపుతోనే అభివృద్ధి

తిరుమలగిరి(సాగర్), నవంబర్ 7: నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ గెలుపుతోనే అది సాధ్యమని నోముల భగత్ సతీమణి నోముల భవాని అన్నారు. మంగళవారం మండలంలో గోడుమడక గ్రామంలో ఆమె ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా భవాని మాట్లాడుతూ సీఎం కేసీఆర్‌తోనే ప్రజలకు, రైతులకు, మహిళలకు, యువతకు మేలు జరుగుతుందని అన్నారు. భగత్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో హాలియా సర్పంచ్ బూడిద మల్లికార్జున్, వీరబోయిన మల్లికార్జున్, మార్కెట్ డైరెక్టర్ పగడాల సైదులు, నాయకులు పచ్చిపాల కొండలు, వీరబోయిన రామరాజు, నాగరాజు, రమేష్, రాంబాబు, వెంకటేశ్వర్లు, బుచ్చాలు, రామయ్య, ఏడుకొండలు, చిన్న అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



గోడుమడక: కారు గుర్తుకు ఓటేయాలని వృద్ధురాలిని అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే నోముల భగత్ సతీమణి నోముల భవాని

### అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

హాలియా: సీఎం కేసీఆర్ పాలనలో హాలియా మున్సిపాలిటీ, నాగార్జునసాగర్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి చూసి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ సతీమణి నోముల భవాని అన్నారు. మంగళవారం హాలియా మున్సిపాలి టీలోని పలు వార్డుల్లో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా భవాని స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలసి తెలంగాణ అమరవీరుల స్థూపం వద్దకు చేరుకున్నారు. అక్కడి అమరవీరులకు ఘనంగా నివాళి అర్పించారు. ఆమె నాయకులు, కార్యకర్తలతో కలసి ప్రతి ఇంటికి వెళ్లి మహిళలకు బొట్టు పెట్టి కారు గుర్తుకు ఓటేసి నోముల భగత్‌కుమార్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పాలనలో తాగునీరు, కరెంట్ కష్టాలు ఎట్లుండే ఇప్పుడు ఎట్లుంది. అన్న విషయాలను మహిళలకు గుర్తుచేశారు. రెండున్నరేళ్ల కాలంలో నాగార్జున సాగర్ నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోను ఇంటింటికి అందజేశారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. హాలియాలో ఏ ఇంటికి వెళ్లినా బీఆర్ఎస్ హయాంలో అభివృద్ధి జరిగిందని ప్రజలు చెబుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దివంగత ఎమ్మెల్యే నోముల నర్సింహ్మయ్య సతీమణి నోముల లక్ష్మి, హాలియా మున్సిపల్ వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యడవల్లి నీలిమా మహేం దర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు వడ్డే సతీష్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ వెంకటయ్య, ప్రసాద్‌నాయక్, కోప్షన్ సభ్యులు చాపల సైదులు, పగడాల సైదులు యాదవ్, పట్టణ ప్రధాన కార్యదర్శి దొరేపల్లి వెంకన్న, ముత్యంరెడ్డి, కాశయ్య, దుర్గారావు, జింకల హరిప్రసాద్, మధుసూదనచారి, బుర్రి మొగలయ్య, మల్లికార్జున్‌నాయక్, షేక్ హుస్సేన్ ఉన్నారు.

- ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ సతీమణి నోముల భవాని ఇంటింటి ప్రచారం

### ఎన్నికల ప్రశాంతతకు సహకరించాలి

త్రిపురారం, నవంబర్ 7: అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా జరి గేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని డీఎస్పీ వెంకటగిరి అన్నారు. మంగళవారం మండలంలోని మాటూరులో ఎస్సై వీరశేఖర్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ఎవరైనా వ్యక్తులు అనుమా నాస్పదంగా గ్రామాల్లో సంచరించినా.. ఫలానా పార్టీకి ఓటేయాలని ఒత్తిడికి గురిచేసినా.. బెదిరించినా పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. 18ఏండ్లు నిండినవారు ఓటరు లిస్టులో తమపేర్లు ఉన్నాయో లేదో చూసుకోవాలన్నారు. హాలియా సీఐ క్రాంతి, సర్పంచ్ లలితపాం డునాయక్, నాయకులు నర్సింహాగౌడ్, బాలునాయక్, సైదానాయక్ ఉన్నారు.

### నాలుగో రోజు మూడు నామినేషన్లు

నిడమనూరు, నవంబర్ 7: ఎన్నికల నామినేషన్ల ఘట్టంలో భా గంగా నాలుగో రోజులు మూడు నామినేషన్లు దాఖలయ్యాయి. మంగళవారం స్వతంత్ర అభ్యర్థులు ఊట విజయ్ కుమార్, చిట్టిపోలు సురేందర్, ధర్మసమాజ్ పార్టీ అభ్యర్థి మామిడి సైదయ్య నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి జె.శ్రీనివాస్ కు సమర్పించారు.

### ముందస్తు టీబీ పరీక్షలు

త్రిపురారం, నవంబర్ 7: మండలంలోని వివిధ గ్రామాల్లో ముందస్తు టీబీ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రమావత్ శంకర్ తెలిపారు. మంగళవారం మండలంలోని అంజనపల్లి, పాల్తితండా గ్రామాల్లో టీబీ పరీక్షలు నిర్వహించారు.